



వంటింట్లో పని ముగించుకొని, చేతులు తుడుచుకుంటూ, రేడియో స్విచ్ ఆన్ చేసింది.

"...." గారిగానం. ప్రక్క వాద్యాలు. ఫలానా....ఫలానా.

ఆమె ముఖం ఒక్కసారి సంతోషంతో వెలిగింది. గబగబా లైటు ఆఫ్ చేసి రేడియో దగ్గరగా కుర్చీలాక్కొని కూర్చుంది. 'విరిబోణి' వర్ణంతో మొదలయింది కచ్చేరి. కుర్చీలో వెనక్కి వాలి కళ్ళు మూసుకుని కూర్చుంది. గాయకుడు పాడుతున్నాడు. అత్యంత మనోహరంగా, హృద్యంగా, తీయగా, మత్తుగా. 'కళ్యాణి' అందుకున్నాడు. ఏం మాధుర్యం ఆ కంఠంలో. మందస్థాయికొచ్చినప్పుడు ఆమె మనసు ఎందుకో ఝల్లుమంది. హృదయం లోపల ఏదో సుతిమెత్తని కదలిక. తనలోపలే పాడుతున్నాడు. ఎందుకిలా కదలిస్తాడు? మధ్యమస్థాయిలో రాగాలాపన. ఆమె మనసాతని గానంలో లీనమయిపోతోంది. ఏవో అందాల లోకాలలో విహరిస్తోంది. చెప్పరాని హోరు. చిత్ర విచిత్ర వర్ణాల కలయిక. రంగురంగుల పూలతో సందడి గొలుపుతున్న నందనవనంలో పువ్వు పువ్వుని పలుకరిస్తున్న అనుభూతి. అదిగో .... అంతలో ఎక్కడికలా తీసికెళ్తాడు తనతోపాటు! ఓహ్! ఎక్కడికి లాక్కుపోతున్నావు నా హృదయాన్ని? ఏ




లోకాలకి? ఏం చూపించదలచుకున్నావు నాకు? ప్రళయ ఝంఝామారుతంలా నీ గానం నన్ను నిలవనీయటంలేదు ఎందుకా విషాదం నీ గళంలో? అది మరీ నన్ను నిలువనీయదు తారస్థాయిని చేరుకున్న నాలోని ఆరాటం, ఆవేదన మెల్లమెల్లగా సేద దీరుతుంది. కాని దాన్నుంచి నాకేం విశ్రాంతి కావాలనిపించటం లేదే? నీ గానం కురిపించే మధురధారలతోతడిపి, మత్తెక్కి, మైమరచి, తూలిపోవాలి సొమ్మసిలిపోయే దాకా నీవు పలికించే విషాదంలో కరిగి నీరై ప్రవహించిపోవాలి ఇది కొన్ని గంటల, కొన్ని రోజుల అనుభూతి కాకూడదు. సదా నాలో నీ గానం మారుమ్రోగుతూ వుండాలి నా మనసు, హృదయం, నాలోని అణువణువూ నీ గంధర్వ గానాన్ని నాలోనే లయింప చేసుకోవాలి ఎలా ఎలా అది సాధ్యం?

ఆమె మూసుకున్న కళ్ళనుంచి బాష్ప ధారలు చప్పుడుకాకుండా ఆ గదిలో ప్రవేశించి, ఆ మసక వెలుతురులోనే ఆమె ముఖాన్ని పరిశీలనగా చూశాడు రేడియో వైపు ఓసారిచూశాడు. నవ్వుకున్నాడతను. కచేరీ అయిపోయింది. రేడియోలో ఏదో అనౌన్స్‌మెంట్ ఇప్పుడు. "కాన్సర్ వ్యాధీ దాని లక్షణాలూ శ్రీ .గారి ప్రసంగం" "ఛ" అంటూ రేడియో కట్టేశాడతను. నెమ్మదిగా ఆమె కళ్ళుతెరిచింది. చిరునవ్వు

నవ్వుతూ అతను వెళ్ళి లైటు వేశాడు.

ఆమె ముఖం మంచులో తడిసిన ముద్ద నందివర్ధనం పువ్వులా కళ్ళకి చల్లగా, మనస్సుకి ఆహ్లాదం కొలుపుతోంది. ఏ లోకంలోనుంచో దిగివచ్చినట్లుగా వుంది. ఆ లోకపు అద్భుత స్మృతులు ఆమెనింకా వదలనట్లుగా ముఖంలో వింత ఆనందపు ఛాయలు. అమూల్యమయిన ధనాన్ని గుప్తంగా యినప్పెట్టెలో పెట్టి తాళాలు బిగించి తృప్తిగా వెనక్కి వచ్చి మామూలు లోక వ్యవహారాలు చూసుకునే ఐశ్వర్య వంతురాలిలా, ఒక్కసారి తల విదిలించి, కుర్చీలోంచి లేస్తూ అడిగిందతన్ని "ఎప్పుడొచ్చారు "

"గంధర్వుడు పూర్తిగా నిన్నాక్రమించు కున్నప్పుడు" చిలిపిగా అన్నాడు.

"పదండి భోంచేద్దాం "

* * *

మృణాళిని తీరిగ్గా కూర్చుని తమల పాకుల యీనెలు తీస్తోంది ఆశ్చర్యంగా అడిగాడు ప్రభాకర్

"అదేమిటీ? ఇవాళ వీణ తీయలేదేం?"

కదలకుండానే "ఎందుకూ?" అంది

"బాగుంది మీ గంధర్వుడి గానం తిరిగి తిరిగి పలికిస్తూ ఆనందిస్తావుగా! విషాదం పలికించడంలో అతని గళం కురిపించే విషాదం గాంధారంలో అతని గమకంలోని సొగసు "

"వూరుకోండి.ఆ గానాన్ని అనుసరించి తిరిగి పలికించే శక్తి ఎవరికీ లేదు. శాస్త్రంలో పండితులు కావచ్చు. అతని కంఠంలో మాధుర్యం, మార్దవం ఎన్ని జన్మలెత్తినా, ఎవరికైనా వస్తుందా!"

"మిగిలిన సంగీత విద్వాంసులందరూ బలాదూరే అంటావు నీగాయకునిముందు." నవ్వుతూ కొంటెతనం వదలకుండా అన్నాడు.

అతని కొంటెతనం గమనించనట్టే ఉత్తేజంగా అంది "ఔను! అంటాను' అతనిలా హృదయపు లోతుల్ని స్పృశించి తట్టి లేపి తనతోపాటు లాక్కుపోయేశక్తి ఎవరికుంది? ఏ క్షణంలోనైనా, ఏ దిక్కు నుంచో అతని గానం విన్నవెంటనే హృదయం పురివిప్పిన నెమలిలా నాట్యమాడుతుందే! కొద్దిసేపు కనిపించకుండా పోయిన తల్లి మాట ఎక్కడో వినపడితే ఆవైపు పసిబిడ్డ ఎలా చూస్తుంది? గమనించారా ఎప్పుడైనా! అదిగో అలా అవుతుంది నా మనసు అతని గానం విన్నప్పుడు "

ఆ గాయకునిపట్ల ఆమెకుగల ఆరాధన ఆమె కన్నుల్లో ప్రకాశవంతంగా వెలుగుతోంది అతని పట్ల గొప్ప మెప్పుదల ఆమె ముఖంలో.

"ఏది ఏమైనా కాని అతను గొప్ప అదృష్టవంతుడు. నీలాంటి అందగత్తెల హృదయంలో "

"మీ వేళాకోళం చాలు జరగండి "


* * *

"మృణా మృణా" ఆఫీసు నుంచి వస్తూనే హడావుడిగా కేకేశాడు అతను.

చిరునవ్వుతో ఎదురు వచ్చిందామె "ఏమిటీ విశేషం? వస్తూనే నా నామస్మరణ ప్రారంభించేరు?"

"మంచి విశేషమే మృణాళినీ! నీ ప్రియాతిప్రియమైనగాయకుడికి మా క్లబ్బువాళ్ళు, ఇంకా కొన్ని సంఘాలు కలిసి సన్మానం చేస్తున్నారు యీ వూళ్ళో "

జ్యోతి కధ కార్టూన్ — భ్రమ




"ఈ వూళ్ళోనే?" ఆమె అరచినంత పని చేసింది ఆనందంతో సంతోష తరంగాలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేశాయి ఆనందంతో కళ్ళు మిలమిలా మెరిశాయి.

ఉల్లాసంగా అతని చేతులు పట్టుకు ఊపేస్తూ అంది "ఎంత తియ్యటి కబురు చెప్పేరండీ! ఎప్పుడండీ సన్మానం?"

"రేపే"

"ఏమండీ! స్టేషనుకి మీ కల్బువాళ్ళే వెళ్ళి రిసీవ్ చేసుకుంటారనుకుంటాను"

"ఔను నేనూ వెళ్ళాలి ఏం? నాతో పాటు నువ్వూ వస్తావా?"

"వద్దులెండి. అలా ఆ స్టేషన్‌లో మీ వాళ్ళ మామూలు మర్యాదల, పలకరింపుల మధ్య ఆయన్ని చూడాలనిలేదు మనింటికి విడిగా ఆయన్ని ఆహ్వానించాలి. మంచి విందు ఏర్పాటు చేయాలని."

"తప్పకుండా! ఆయన ఒప్పుకుంటే."

తల వంచుకుని సాలోచనగా తన గోళ్ళ కాంతి చూసుకుంటోంది. ఆమె ఆలోచనా ధోరణి గమనించాడు ప్రభాకరం

"ఏమిటాలోచిస్తున్నావ్?"

"ఏం లేదూ" దీర్ఘంతీసి ఏదో ఉందన్నట్లు ఆగింది.

"ఊ చెప్పు"

"ఏమండీ ఒక్కటడుగుతాను. నిజం చెప్తారా?"

"అలాగే!"

"నేనింతగా అతని గానాన్ని మెచ్చుకుంటూ, అభిమానిస్తూ అతన్ని చూడ్డానికి తహతహలాడుతుంటే మీకు అసూయ కాని కలగటం లేదుకదా!" సూటిగా చూస్తూ అంది

"లేదు మృణా! నీకు సంగీతమంటే

ఉండే అభిరుచికి నాకెంతో సంతోషం. ఏదైనా కళని హృదయ పూర్వకంగా ఆస్వాదించగలగడం, గొప్ప అదృష్టం. అందులో తన్మయులై, యీ నిత్యజీవిత వ్యవహారాలని కొంతసేపైనా మర్చిపోగలుగుతారు నీలాంటివాళ్ళు. ఆ రసాస్వాదనవల్ల కలిగిన ఆనందం, పారవశ్యం మనిషిని మళ్ళీ క్రొత్త ఉత్సాహంతో, చైతన్యంతో నింపుతాయి ఈ తియ్యని అనుభూతులే లేకపోతే జీవితం మహా చప్పగా వుంటుంది "

తేలిగ్గా నిట్టూర్చి "అందరు మగవాళ్ళు మీలా ఉండరు భార్య కాస్త పరాయి మగవాణ్ణి ఏ కాస్తయినా మెచ్చుకుంటే కళ్ళెర్రజేసి, పళ్ళు కొరికే అర్భకులే కాని ఆమెలోని కళాతృష్ణని అర్థం చేసుకోగలిగే మగవాళ్ళెంతమంది?" అంది భర్తవైపు ప్రేమగా చూస్తూ.

"కాని మృణా! ఒకటి. కళమీద గల ఆరాధనతో ఆ కళాకారునిమీద ఒక విధమయిన ఆకర్షణ పెంచుకుంటారు కొంతమంది "

లోలోన ఉలికిపడిందామె. బెదిరిన పిట్టలా, రెపరెప లాడించింది కనురెప్పలు. నిజమా? తా నా స్థితిలో ఉందా? సందేహం ఊపిందామె హృదయాన్ని. ఎందుకో మరి అతన్ని సమక్షంలో ఊహించుకుంటే పులకరించి పోతోంది మనసు ఎల్లప్పుడూ వెన్నెల్లో, చల్లని రాత్రి, పువ్వుల తోటలో అతని అద్భుత గానానికి తను ఏకైక శ్రోతగా నిలవాలని హృదయం ఉవ్విళ్ళూరుతుంది నిర్జనమయిన, అహ్లాదకరమయిన సాయంత్రాలన్నీ, ఏ సముద్ర తీరాన్నో అతని గాన మాధుర్యాన్ని తల్చుకుంటూ గడిపేయాలనిపిస్తుంది ఇదేమిటి? ఇది వ్యక్తిమీద ఆకర్షణా? కాదు కాదు తనకే అర్థం కావటంలేదు.

* * *

వేకువఝామునే కళ్లు తెరుస్తూనే తోటలోకి చూపింది కిటికీలోంచి ఉదయం విచ్చుకున్న తెల్లని పూలమీద పడి మెరు

---

మినీ కథ

# పరిష్కారం

"ఏమిటమ్మా యిది? శుభలేఖా? వెరీ గుడ్ కంగ్రాట్యులేషన్స్ " మందపాటి కళ్ళద్దాల్లో నుండీ చూస్తూ అన్నాడు ప్రిన్సిపాల్.

కల్పన మొహం మరింత ఎర్రబడింది.

"సార్! అది రామకృష్ణ నన్నల్లరి పెట్టటానికి వేయించాడు మీరు తగిన చర్య తీసుకోవాలి అతనిమీద "

షాక్ తిన్నట్లుగా ఆయన చేతిలోంచి 'వెడ్డింగ్ కార్డు' జారి క్రింద పడింది

"ఈజిట్? అతను బ్రిలియెంట్ స్టూడెంటనుకున్నా నింతకాలమూ ఐ విల్ సీ హిమ్ నౌ " డిసిప్లిన్‌లో చండప్రచండుడని పేరు పొందిన ప్రిన్సిపాల్‌గారిలో దుర్వాసుడు కన్పించా డా క్షణంలో.

స్తోంది. చల్లని పిల్లగాలులు చెవిదగ్గరగా 'అద్భుతమయిన గానంతో నిన్ను మురిపించే గంధర్వుడు ఈ రోజే నీకు దర్శనమిస్తాడు' అని గుసగుస లాడినట్లనిపించి పులకించింది

సాయంత్రమయింది. ప్రభాకర్ గాయకుని సన్మానపు ఏర్పాట్లలో మునిగిపోయాడు వేదిక నలంకరించారు ప్రేక్షకులలో మొదటి వరుసలో కూర్చున్న మృణాళిని కళ్లు ఎవరో దివ్యపురుషుణ్ణి చూడబోతున్నాననే మహదానందంతో వెలిగిపోతున్నాయి. వేదికకటువైపునుంచి ఎవరో వేదికమీదికి అడుగుపెట్టారు. తెలియని ఉద్వేగంతో గభాలున ముందుకు వంగి కూర్చుంది గాయకుడు నడచి వచ్చి తన కేర్పాటు చేసిన ఆసనంలో కూర్చున్నాడు మృణాళిని దృష్టి గాయకునివేపు కేంద్రీకరించబడింది సభ ముగిసే పర్యంతమూ ఆమె తన్మయ స్థితిలోనే ఉంది. గాయకుని ప్రతి పలుకూ ఆమె మనసులో గంధర్వ గానంలా వినిపించింది అతని ప్రతి కదలికా ప్రత్యేకతని సంతరించుకుందామె దృష్టిలో.

"ఎంత గొప్పగా పాడతాడు."

"దైవ కృప"

"పూర్వజన్మ సుకృతం."

"అందరికీ రమ్మంటే వస్తుందా?"

"కన్న తల్లిదండ్రులదృష్టవంతులు."

"కట్టుకున్న భార్య మరీను"

ప్రశంసా వాక్యాలు గుసగుసల్లా వినిపిస్తున్నాయి.

'సన్మానం ముగిసింది. ఆ గానమూర్తికీ సన్మానమేపాటిది?' అనుకుంటూ పెదవి విరిచింది మృణాళిని భర్తతో కలిసి ఇంటికి వెళ్తూ

'కళాకారుడికి తన కళా మాధుర్యాన్ని అనుభవించగలిగే రసిక హృదయాలే నిజమైన సన్మానం! కళకు ఏమిచ్చి విలువ కట్టగలం?'

"ఇంతకీ రేపు" కుతూహలంగా, ఆశగా చూసింది భర్తవైపు

"ఆ! అన్నట్టు చెప్పలేదు కదూ! రేపురాత్రి భోజనాని కాహ్వానించేను

---

కల్పన లేచి వినయంగా "థాంక్యూ సర్" అని వెళ్ళిపోయింది

ఈ సంఘటన జరిగిన కొన్నాళ్ళకి—

రామకృష్ణ కల్పనతోపాటు ప్రిన్సిపాల్ రూమ్‌లో కొచ్చాడు

ఆయన చేతికి 'వెడ్డింగ్ కార్డు' ఇచ్చాడు.

"యస్—వాటీజ్ దిస్?" అన్నాడు కోపంగా చూస్తూ ఆయన.

మళ్ళీ ఆయనే "అయ్ మళ్ళీ ఇంకోటి వేయించావా? యూ" అని ఏదో అనబోతుంటే—

"క్షమించండి సార్, నేను వేయించింది యిదొక్కటే! మే మిద్దరం నిజంగానే పెళ్ళి చేసుకుంటున్నాం" అన్నాడు రామకృష్ణ.

"అయితే మొన్నటి శుభలేఖ వేయించిం దెవ్వరు?" అయోమయంగా అడిగేడు.

"కల్పనే!"

—కాటూరి రవీంద్ర త్రివిక్రమ్

మవింటి కాయన్ని. వస్తానన్నారు "

"అబ్బ కృతజ్ఞురాలిని మీకు."

"ఎందుకూ!"

"ఎందుకేమిటి? ఆయనకు మన ఇంట ఆతిధ్య మివ్వగలగటం ఎంత అదృష్టం! భోజనాలయ్యాక మన తోటలో ప్రశాంతంగా కూర్చోవాలి ఆయనచేత 'మా జానకీ ' పాడించుకోవాలి."

"అన్నట్లు మా క్లబ్ ప్రెసిడెంట్ రాఘవరావుని కూడా పిలిచేను భోజనానికి."

అయిష్టంగా చూసింది

"పర్వాలేదులే మృణా! అతను వెంటనే వెళ్ళిపోతాడు మన ముఖ్య అతిధితో మనం కావలసినంతసేపు కాలక్షేపం చెయ్యవచ్చు!"

"తలుచుకుంటేనే నాకేదో తెలియని ఉద్వేగం కలుగుతోంది సుమండీ! ఏమిటో మనం అంత గొప్పగా గౌరవించి ఆరాధించే వ్యక్తులముందు కనీసం నిలబడాలన్నా అపురూపంగా, పెద్ద గౌరవంగా భావిస్తాం. అలాంటిది అంతటి వ్యక్తి మనింటికి రావటం, ఆయనదగ్గర కూర్చుని చూస్తూ, ఆయనతో మాట్లాడడం, నిజంగా జీవితంలో, అతి గుప్తంగా భద్రంగా దాచుకునే చక్కని స్మృతి "

"ముందే అన్నీ వూహించుకుని మురిసిపోతున్నావే! అది అంత ఆరోగ్యకరమయిన అలవాటు కాదు సుమా!" మందలించినట్టుగా అన్నాడు.

* * *

"రండి! రండి!" గేటు తీసుకుని లోపలికి అడుగుపెడుతున్న రాఘవరావునీ గాయకుడ్నీ అత్యంత ఆదరంగా ఆహ్వానించారు దంపతులిద్దరూ. సంతోషంతో పువ్వులా విప్పారిన ఆమె ముఖంలో గాయకునిపట్ల భక్తి గౌరవాలు స్పష్టంగా కనపడుతున్నాయి. డ్రాయింగురూములో కూర్చున్నారు నల్గురూ.

పట్టరాని కుతూహలంతో గాయకునివైపు చూస్తున్నది మృణాళిని అతని నోటివెంట ఏం పలుకు వెలువడుతుందో నని

చిరునవ్వుతో అన్నాడు "మీ రిద్దరూ మంచి సంగీతాభిమానుల్లా కనపడుతున్నారు."

"మా మృణా వీణ కూడా వాయించ "


"ఏదో కొద్దిగా నేర్చుకున్నాను" సంకోచంగా, సిగ్గుపడుతూ అంది మళ్ళీ నెమ్మదిగా అన్నది "ఐనా మీ వంటివారి ముందు మాలాంటివాళ్ళు."

"ఆ! అలా అనకండి ఎవరి విద్య వారిది "

ఇంతలో రాఘవరావు కల్పించుకుని అన్నాడు

"విద్య అందరికీ రమ్మంటే వచ్చేదా? పూర్వజన్మ సుకృతం అన్నట్టు మీరీమధ్య యిల్లు కట్టించినట్టున్నారు. సిమ్మెంటెలా సంపాదించారూ?"

"ఏముంది రాఘవరావుగారూ! లంచం అనేది లక్ష పన్లు చేయిస్తుంది కదా! కంట్రాక్టరుగాడు కొంచెం పేచీ రకం లెండి. ఏదో యిల్లు కట్టాం పెళ్ళిచేసేం అనీ మా అమ్మాయి పెళ్ళి కూడా చేసేను అబ్బ యేం ధరలు పెరిగిపోయాయండి. మా అమ్మాయి పెళ్ళికి అను




కున్న దానికన్న 8 వేలపైన అయింది ఖర్చు" ప్రభాకర్ వేపు తిరిగి అన్నాడు

"ఇది మీ స్వంత యిల్లే నేమిటండీ!"

చిరునవ్వుతో "అవునండీ! యీ మధ్యనే కట్టుకున్నాం" అన్నాడు

గాయకుడు మళ్ళీ కుతూహలంగా, కాస్త ముందుకు వంగి రహస్యంగా అడిగాడు "అన్నట్టు యీమధ్య మీ ఆఫీసులో రంగనాథాన్ని ఉద్యోగంలోంచి ఊడబీకేశేట్టగా "

"మీకెలా తెలుసు?" రాఘవరావూ, ప్రభాకర్ ఒక్కసారే అడిగేరు ఆశ్చర్యంగా


"వాడు మాకు బంధువే లెండి! దూరపు చుట్టరికం మా అమ్మాయిని వాడి తమ్ముడికి చేసుకోమంటే తెగ నీలిగేడు "

చటుక్కున లేచింది మృణాళిని. "లోపల ఏర్పాట్లు చూపి " మాట సగం చెప్తూనే వెళ్ళిపోయింది

లోకాభిరామాయణంలో పడ్డారు మగాళ్లు ముగ్గురూ పెరిగే ధరలూ, లంచాలూ, ఆఫీసులూ, పెళ్ళిళ్ళ మోసాలు ఎన్నో దొర్లుతున్నాయి వారి సంభాషణలో

గంటపోయాక మృణాళిని మెల్లగా ఆ గదిలోకి వచ్చి అంది "భోజనాలకి లేవండి "

ఆ కంఠపు తీరు క్రొత్తగా తోచి ఆమె ముఖంలోకి చూసేడు ప్రభాకర్ పాలిపోయి ఉన్న ముఖం బాధ ఏదో రెపరెప లాడుతోంది కన్నుల్లో. క్షణం చూసి అర్థమయినట్లుగా తలపంకించి, లోలోన నవ్వుకున్నాడు



పిచ్చాపాటి మాట్లాడుతూనే భోజనం చేస్తున్నారు ముగ్గురూ. మధ్యలో ఓసారి మాత్రం మృణాళిని నుద్దేశించి అన్నాడు గాయకుడు "అద్భుతంగా ఉన్నాయండీ వంటకాలు చాలా హడావుడి చేసారే!" అవి. చిన్నగా నవ్వి వూరుకుంది వెంటనే రాఘవరావువైపు తిరిగి తను యిందాకా ఆపేసిన విషయం గురించి అందుకున్నాడు " అదే మా అన్నయ్యగారబ్బాయికి పోలియో వ్యాధి వచ్చినప్పుడు " అంటూ.

మోహనరాగాన్ని జగన్మోహనంగా ఆలాపించగల నోరు అనుకుంటూ అతని పెదవులవైపు చూపింది మృణాళిని. భోజనాలు ముగిశాయి.

మౌనంగా తాంబూలం పళ్ళెం డ్రాయింగ్ రూంలో పెట్టి వేరే గదిలోకి వెళ్ళిపోయింది మృణాళిని మరో గంట అవీ, యివీ మాట్లాడుకున్నారు మగాళ్లు.

"శలవుతీసుకుంటా నింక మీ ఆతిథ్యానికి కృతజ్ఞుడ్ని" అన్నాడు గాయకుడు లేవడానికి సిద్ధపడుతూ

"అప్పుడే వెళ్తారా? ఉండండి మా మృణాళిన్ని పిలుస్తా "

కిటికీలోంచి వెన్నెల్లోకి చూస్తూ నిల్చున్న మృణాళిని వెనుకగా వెళ్ళి భుజంమీద చెయ్యివేశాడు

"ఆయన వెళ్తానంటున్నారు."

"ఊఁ!!"

"నువ్వు సంగీత చర్చ ఏదో చేస్తావనుకున్నాను."

గబుక్కున తల వూపుతూ అంది. "వద్దు వద్దు వెళ్ళనివ్వండాయన్ని "

"ఎందుకలా నిరుత్సాహంగా "

ఉద్వేగంగా, మాటి మాటికీ తల తిప్పుతూ అంది. "వద్దు. నే భరించలేను "

"ఏమిటి?"

"ఏమిటా? అవేం మాటలు అతనలా మాట్లాడ్డం లంచాలు, కంట్రాక్టర్లు, జబ్బులు, ఆఫీసులూ అయ్యో! కలుసుకోకపోయినా బాగుండేది. నా చక్కటి కల కలగానే వుంటే "

వెనక్కి తిరిగేడు ప్రభాకర్ గాయకుణ్ణీ రాఘవరావునీ సాగనంపడానికి. □